1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 156 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 21 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 156 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 April 2025 PAGES : 8 PRICE : 3/-

## చంద్రబాబు నిజమైన టైమ్ ట్రావెలర్.. ఎవరైనా అంగీకరించాల్సిందే!

డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు
నేడు చంద్రబాబు జన్మదినం
అసెంబ్లీ హాల్ లో చంద్రబాబు ప్రసంగాల పుస్తకం ఆవిష్కరణ
హాజరైన రఘురామకృష్ణరాజు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 20)

చంద్రబాబు భవిష్యత్తును ముందుగానే ఊహించగలరని కితాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా అసెంబ్లీ హాల్ లో జరిగిన చంద్రబాబు ప్రసంగాల పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు విజన్‌ను ఎంతటి వ్యతిరేకులైనా అంగీకరించాల్సిందేనని అన్నారు. భవిష్యత్తును ముందుగానే ఊహించగల నిజమైన 'టైమ్ ట్రావెలర్' చంద్రబాబు అని అభివర్ణించారు. మహాత్మా గాంధీలోని ఓర్పు, సుభాష్ చంద్రబోస్‌లోని విప్లవ ధోరణి చంద్రబాబులో కనిపిస్తాయని, అయితే సహనం, ఓర్పు ఎక్కువగా ప్రదర్శిస్తూ అప్పుడప్పుడు విప్లవ స్ఫూర్తిని కూడా చూపిస్తారని వ్యాఖ్యానించారు. విదేశాల్లో ఉన్నా కూడా వీడియో, టెలికాన్ఫరెన్సుల ద్వారా రాష్ట్ర వ్యవహారాలను సమీక్షిస్తారని, ఆయన పనితీరు అలాంటిదని రఘురామ వివరించారు. ఇంతటి గొప్ప నాయకుడితో కలిసి పనిచేసే అవకాశం రావడం ఆలస్యమైనా, ఇప్పుడు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విజనరీ లీడర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని వెల్లడించారు. చంద్రబాబు మిగతా 2లో

## అనితర సాధ్యుడు చంద్రబాబుకు వజ్రోత్సవ జన్మదిన శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 20)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "అనితర సాధ్యుడు చంద్రబాబుకు వజ్రోత్సవ జన్మదిన శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రగతిని పునరుజ్జీవింపచేయడం ఆయన వంటి దార్శనికుడికే సాధ్యం. చంద్రబాబు విజన్, నిరంతరం పనిలో చూపే ఉత్సాహం అద్భుతం. భవిష్యత్తు అంచనా వేసి వ్యవస్థలను నడిపించే విధానం స్ఫూర్తిదాయకం. ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవుణ్ని ప్రార్థిస్తున్నా" అని పవన్‌కల్యాణ్ తెలిపారు.

**ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టిన రోజులు చేసుకోవాలి: గవర్నర్**

సీఎం చంద్రబాబుకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఏపీ అభివృద్ధికి మిగతా 2లో

## నా స్నేహితుడు చంద్రబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 20)




ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "నా స్నేహితుడు చంద్రబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు. భవిష్యత్ రంగాలపై దృష్టి సారించి ఆయన పని చేస్తున్నారు. ఏపీ అభివృద్ధికి అవిశ్రాంతంగా పనిచేస్తున్న చంద్రబాబు పనితీరు ప్రశంసనీయం. ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నా" అని మోదీ తెలిపారు.

"సీఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు. ఆయన ప్రయత్నాలు ఏపీని పురోగతిలో కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నాయి. చంద్రబాబుకు ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నాను"–కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

"చంద్రబాబుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆ భగవంతుడు చంద్రబాబుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి. ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని చంద్రబాబుకు భగవంతుడివ్వాలి." – తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వైకాపా అధినేత జగన్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన దీర్ఘాయుష్షుతో జీవించాలని కోరుకుంటున్నట్లు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. మిగతా 2లో

## ఒకే గుడి, ఒకే బావి.. మోహన్ భగవత్ పిలుపు



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 20)

కుల భేదాలకు స్వస్తి పలకాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) చీఫ్ మోహన్ భగవత్ హిందూ కమ్యూనిటీ ప్రజలకు పిలుపునిచ్చారు. "ఒకే గుడి, ఒకే బావి, ఒకే శ్మశాన వాటిక" అనే సూత్రానికి మనమంతా కట్టుబడి ఉండాలని సూచించారు. దీన్ని పాటిస్తూ సామాజిక సామరస్యానికి కృషి చేయాలని కోరారు. అలీగఢ్‌లో ఐదు రోజుల పర్యటనలో ఉన్న మోహన్ భగవత్ అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హిందూ విలువల ప్రాముఖ్యతను చెప్పారు. "ప్రపంచవ్యాప్తంగా శాంతి సాధించడానికి ముందుగా.. భారత్ సామాజిక ఐక్యత సాధించడం కీలకం. హిందూ సమాజానికి పునాదిగా భావించే సంస్కారం (విలువలు), సంప్రదాయం, సాంస్కృతిక విలువలు, నైతిక సూత్రాల పేరుతో ఆ చీకటి లోయల లోతుల్లో పాతుకుపోయిన ఈ సమాజ ఆలోచన తీరును నిర్మూలించాలి. కుల భేదాలకు స్వస్తి పలకాలి" అని పిలుపునిచ్చారు. "నైతిక విలువలను పాటిస్తూ సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోవాలి. ఎలాంటి భేదాలు చూపకుండా అన్ని వర్గాల వారిని ఇళ్లలోకి ఆహ్వానించాలి. అట్టడుగు స్థాయిలో సామరస్యం, ఐక్యతను వ్యాప్తి చేయాలి. సంస్కారం అనే పునాదిపై నుంచి కుటుంబం, దాని విలువలు రూపుదిద్దుకున్నాయి.

ఇది సమాజంలో ప్రాథమిక యూనిట్‌గా ఉంటోంది. జాతీయవాదం, సామాజిక ఐక్యత పునాదులను మరింత బలోపేతం చేసేందుకు అన్ని పండుగలను సామూహికంగా నిర్వహించడం ఎంతో ముఖ్యం" అని పేర్కొన్నారు.

## హైదరాబాదులో ప్రైవేట్ బస్ ఓనర్ల సమావేశం.. తనను పిలవలేదంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం

ప్రైవేట్ బస్ ఓనర్లలో కొందరు చేతకానివాళ్లు ఉన్నారంటూ జేసీ తీవ్ర వ్యాఖ్యలు
అలాంటి అసమర్థులే బస్సులు లీజుకు ఇస్తుంటారని వ్యాఖ్యలు
లీజుకు ఇచ్చిన బస్సులు అనంతపురం జిల్లాలో తిరగనివ్వబోమని హెచ్చరిక
సొంత బస్సులైతేనే తిరగనిస్తామని స్పష్టీకరణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 20)



ప్రైవేట్ బస్సులను లీజుకు ఇచ్చే పద్ధతిపై టీడీపీ సీనియర్ నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కొందరు ప్రైవేట్ బస్సు యాజమాన్యాల తీరుపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో ప్రైవేట్ బస్సు యజమానులు నిర్వహించిన సమావేశాన్ని ప్రస్తావిస్తూ, తనను ఆ సమావేశానికి పిలవకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమావేశానికి ఆహ్వానించకపోయినా తనకు ఎలాంటి నష్టమూ లేదని అన్నారు. ఈ మీటింగ్ పెట్టిన బస్సు ఓనర్లకు ఎవరికీ సరైన అవగాహన లేదని విమర్శించారు. బస్సులను ఎలా నడపాలో తనకు బాగా తెలుసని జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## చంద్రబాబు.. ఓ నిత్య విద్యార్థి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 20)

అమరావతి: ఏదైనా కొత్త విషయాన్ని చిన్న కుర్రాడు చెప్పినా.. శ్రద్ధగా వింటూ టైమ్ మర్చిపోయి, నిత్య విద్యార్థిగా సీఎం చంద్రబాబు నేర్చుకుంటారని ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు అన్నారు. ఆయన సమయపాలనతో ఒకరిద్దరికి ఇబ్బంది కలిగినా.. రాష్ట్ర ప్రజలకు భవిష్యత్‌లో ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ఆయన ఆదర్శ రాజకీయవేత్త అని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ పుట్టిన రోజు సందర్భంగా అసెంబ్లీ కమిటీ హాల్‌లో రెండు పుస్తకాలను రఘురామకృష్ణరాజు, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు ఆవిష్కరించారు. చంద్రబాబు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చేసిన ప్రసంగాలకు సంబంధించి, రెండు పుస్తకాలను జయప్రద ఫౌండేషన్ ప్రచురించింది. పుస్తకాలను తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్, సీనియర్ పాత్రికేయులు, రచయిత విక్రమ్ పూల మిగతా 2లో

## హసీనా కోసం ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించిన బంగ్లాదేశ్

రెడ్ కార్నర్ నోటీసు జారీచేయాలని విజ్ఞప్తి



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 20)

భారత్‌లో తలదాచుకుంటున్న మాజీ ప్రధాని షేక్ హసీనాతోపాటు 12 మందిని తమ దేశానికి తీసుకొచ్చేందుకు బంగ్లాదేశ్ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. వారి కోసం రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని ఇంటర్‌పోల్‌ను బంగ్లాదేశ్ నేషనల్ సెంట్రల్ బ్యూరో (ఎన్‌సీబీ) పోలీసులు కోరారు. 77 ఏళ్ల హసీనా పదవీచ్యుతురాలయ్యాక భారత్‌కు వచ్చి తలదాచుకుంటున్నారు. ఆగస్టు 5 నుంచి ఆమె భారత్‌లో ఉంటున్నారు. కోర్టుల్లో అప్పీళ్లు, దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగా ఈ విజ్ఞప్తి చేశామని సహాయ ఐజీ ఇనాముల్ హక్ సాగొర్ శనివారం వెల్లడించారు.

## ఠాక్రేల మధ్య చర్చలు - సంజయ్ రౌత్

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 20)



రెండు దశాబ్దాలుగా విరోధులుగా ఉన్న నవనిర్మాణ్ సేన, శివసేన ల అధ్యక్షులు త్వరలో కలిసి పోనున్నారనే వార్తలు మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిగా మారాయి. దీనిపై తాజాగా ఉద్ధవ్ సేన ఎంపీ సంజయ్ రౌత్ మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ పొత్తుకు సంబంధించి ఎటువంటి సంప్రదింపులు జరగలేదని, కేవలం వీరి మధ్య భావోద్వేగ చర్చలు మాత్రమే జరుగుతున్నాయని స్పష్టం చేశారు. "రాజకీయ పొత్తు లేదు. కేవలం భావోద్వేగ చర్చలు మాత్రమే జరుగుతున్నాయి" అని సంజయ్ రౌత్ వెల్లడించారు. అయితే, భవిష్యత్తులో రాజకీయంగా ఏకమవుతారా అన్న అంశాన్ని మాత్రం ఆయన తోసిపుచ్చలేదు. సోదరులిద్దరూ నిర్ణయం తీసుకుంటారు అని చెప్పారు. మహారాష్ట్ర ప్రజలు, మరాఠీ భాష ప్రయోజనాల కోసం ఉద్ధవ్‌తో కలిసి పని చేసేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని రాజ్ ఠాక్రే ఇటీవల పేర్కొన్న సంగతి తెలిసిందే. ఇందుకు ఉద్ధవ్ కూడా సానుకూలంగా స్పందించడంతో ఇరువురు ఏకం కానున్నారనే వార్తలు విస్తృతమయ్యాయి. అయితే, గత లోక్‌సభ ఎన్నికల ముందు ఎన్డీయేకు మద్దతిచ్చిన రాజ్‌ఠాక్రే.. విపక్ష శివసేన(యూబీటీ)తో కలిసి పనిచేస్తే మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామమే అవుతుంది.

## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 20)

ఏపీ సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలను తెలుగు రాష్ట్రాల్లో తెదేపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహిస్తున్నారు. పార్టీ కార్యాలయాల్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్నారు.



మరోవైపు ఆలయాల్లో నేతలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

**మంగళగిరి కేంద్ర కార్యాలయంలో..**

మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి

### అనితర సాధ్యుడు చంద్రబాబుకు వజ్రోత్సవ జన్మదిన శుభాకాంక్షలు

ఆయన కృషి కొనసాగాలన్నారు. రాష్ట్ర ప్రజలకు మార్గదర్శకంగా నిలిచారు: నందమూరి రామకృష్ణ సీఎం చంద్రబాబుకు నందమూరి రామకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దూరదృష్టి గల నాయకత్వంతో ఆయన రాష్ట్ర ప్రజలకు మార్గదర్శకంగా నిలిచారన్నారు. అభివృద్ధి ప్రదాతగా ఏపీని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నారని చెప్పారు. ఆయురారోగ్యాలతో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

### నా స్నేహితుడు చంద్రబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు

"నిండు నూరేళ్లు సుఖశాంతులతో చంద్రబాబు వర్ధిల్లాలి. సుభిక్ష పాలన అందించేందుకు చంద్రబాబుకు దేవుడు మరింత శక్తినివ్వాలి." – భారాస అధినేత కేసీఆర్

"ఏపీ సీఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు. ఉమ్మడి ఏపీ సీఎంగా ఆయన మంచి పనులు చేశారు. చంద్రబాబు తీసుకొచ్చిన హైటెక్ సిటీ సహా.. ఐటీ అభివృద్ధిని మేం కొనసాగించాం. మంచి పనులను భారాస ఎప్పుడూ అడ్డుకోలేదు"– భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

### హైదరాబాదులో ప్రైవేట్ బస్ ఓనర్ల సమావేశం.. తనను పిలవలేదంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం

అయితే, ప్రైవేట్ బస్సు యజమానుల్లో కొందరు చేతకాని వాళ్ళు ఉన్నారని, వారి అసమర్థత కారణంగానే ప్రైవేట్ బస్సు రవాణా రంగం నష్టాలను చవిచూస్తోందని ఆయన ఆరోపించారు. అటువంటి వారే తమ బస్సులను లీజుకు ఇస్తున్నారని విమర్శించారు.బస్సులను లీజుకు ఇచ్చే విధానాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు జేసీ స్పష్టం చేశారు. ముఖ్యంగా, లీజుకు తీసుకున్న బస్సులను అనంతపురం జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ తిరగనివ్వబోమని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. "లీజుకు ఇచ్చిన బండ్లు అనంతపురం జిల్లాలో తిరగడానికి వీల్లేదు. ఎలా తిప్పుతారో చూస్తాం. సొంత బస్సులైతేనే తిరగాలి" అంటూ స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో సమావేశమైన బస్సు యజమానుల సంఘం, ముందుగా బస్సులను లీజుకు ఇవ్వకూడదనే అంశంపై స్పష్టమైన తీర్మానం చేయాలని జేసీ ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ తర్వాతే ఇతర విషయాల గురించి మాట్లాడాలని సూచించారు. బస్సు అసోసియేషన్‌లో ఎవరున్నా సరే, లీజు పద్ధతిని మాత్రం అనుమతించకూడదని ఆయన గట్టిగా చెప్పారు.

### చంద్రబాబు.. ఓ నిత్య విద్యార్థి

రూపొందించారు. 'స్వర్ణాంధ్రప్రదేశ్ సారథి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలు' పేరుతో రెండు సంపుటాలు ప్రచురించారు. 1995–2003, 2004–2014 మధ్య చంద్రబాబు ప్రసంగాలను సంపుటాలుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి అచ్చెన్నాయుడు, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

నిర్వహించారు. 75 కిలోల కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి అచ్చెన్నాయుడు, టీడీ జనార్దన్, వర్ల రామయ్య, అశోక్‌బాబు, వీవీవీ చౌదరి, నన్నపనేని రాజకుమారి, ఎ.వి.రమణ హాజరయ్యారు. విజనరీ లీడర్ చంద్రన్న పేరిట ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను నేతలు తిలకించారు. అలిపిరిలో..

చంద్రబాబు జన్మదిన వేడుకలను తిరుమల అలిపిరి మార్గంలో పార్టీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా కొబ్బరికాయాలు కొట్టి పూజలు చేశారు. హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. వేడుకలకు ఏపీ మాజీ మంత్రి సోమిరెడ్డి, నందమూరి సుహాసిని, తితిదే బోర్డు సభ్యుడు నర్సిరెడ్డి, తెదేపా నేత అరవింద్‌కుమార్ గౌడ్ హాజరయ్యారు.

### చంద్రబాబు నిజమైన టైమ్ ట్రావెలర్.. ఎవరైనా అంగీకరించాల్సిందే!

తత్వాన్ని అర్థం చేసుకున్న వారు ఎవరైనా గొప్పగా రాణిస్తారని ఆయన అన్నారు. దురభిమానులు కాకుండా, మంచి అభిమానులు కలిగిన ఏకైక నాయకుడు చంద్రబాబు అని తాను చాలామందికి చెప్పానని వివరించారు. పార్టీలోని నాయకులంతా చంద్రబాబు వ్యక్తిత్వాన్ని ప్రేమిస్తారని పేర్కొన్నారు. చంద్రబాబుకు సమయపాలనపై అంత పట్టింపు ఉండదేమోనని తాను కూడా మొదట్లో భావించానని, కానీ దాని వెనుక ఉన్న కారణాన్ని తర్వాత గ్రహించానని రఘురామ తెలిపారు. చిన్నవారు చెప్పే కొత్త విషయాలను సైతం ఎంతో శ్రద్ధగా వింటారని, ఆ క్రమంలో సమయాన్ని కూడా మరచిపోతారని, ఆయనొక నిత్య విద్యార్థి అని కొనియాడారు. ఈ నేర్చుకునే తత్వం వల్ల ఒకరిద్దరికి సమయం విషయంలో ఇబ్బంది కలిగినా, రాష్ట్రానికి మాత్రం భవిష్యత్తులో ఎంతో మేలు జరుగుతుందని స్పష్టం చేశారు.

### పొదిలి ఎఎంసి ఛైర్మన్ డాక్టర్ ఇమామ్ సాహెబ్‌ను సత్కరించిన మండల తెలుగు యువత అధ్యక్షుడు పోపూరి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 20)

పొదిలి మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపీటీసీ డాక్టర్ ఇమామ్ సాహెబ్‌ను ఆదివారం పొదిలి మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, కొల్ల నరేంద్ర, రావిపాటి ఆంజనేయులు, పోక శ్రీను, కాటూరి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.





### ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 20)

కొండపిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా కొండపి పంచాయతీ సచివాలయంలో పుట్టినరోజు వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారు అని అన్నారు. పేద ప్రజలతో పాటుగా మధ్యతరగతి కుటుంబాలకు కూడా రెండున్నర లక్ష ల రూపాయల ఇన్సూరెన్స్ తీసుకువచ్చి ప్రతి ఒక్క కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రతి చోట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఒక పండగ వాతావరణంలా జరుపుకుంటున్నారు అంటే ఆంధ్రుల యొక్క గుండెల్లో వారికున్నటువంటి స్థానం అలాంటిది అని తెలిపారు. ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని అండదండలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎప్పటికి ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కొండేపి సచివాలయ పంచాయతీ కార్యదర్శిని అభినందించారు.

### నర్సింగ్ సాంబయ్య, మోబీనా మౌలాలిని సత్కరించిన ఆకుపాటి వెంకటేష్ మిత్ర బృందం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 20)

పామూరు పట్టణంలోని ఎంపీటీసీ ఆకుపాటి క్యాంపు కార్యాలయం వద్ద నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్లగా ఎన్నికైన నర్సింగ్ సాంబయ్య, మోబీనా మౌలాలిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంకటేష్ మిత్ర బృందం వారికి శాలువాలు కప్పి, పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



### హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు

**75వ పుట్టినరోజు సందర్భంగా 75 కిలోల కేట్ చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు**

**ఘనంగా చంద్ర దర్శనం పుస్తక ఆవిష్కరణ**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 20)

ప్రజల కష్టాలు తెలుసుకుని పాలన అందించే నాయకుడు చంద్రబాబు నాయుడని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కొనియాడారు. ఎన్నో సంస్కరణలు తేవడం ద్వారా తెలుగురాష్ట్రాల దశదిశ మార్చిన విజనరీ లీడర్ అని అన్నారు. హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్ పోర్టు,ఇలాంటి ఎన్నో ప్రాజెక్టులకు అంకురార్పణ జరిగింది ఆయన ఆలోచనలు, విజన్ తోనేనన్నారు. ఈ రోజు తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే నంబర్ 1గా ఉందంటే అప్పట్లో చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలే కారణమన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు నాయకత్వంలో పనిచేసే






అవకాశం నాకు దక్కిందన్నారు. నలభై ఏళ్లుగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని చెప్పుకునేందుకు గర్వపడుతున్నామన్నారు. హైదరాబాద్ ను కోల్పోయామనే బాధ ఉన్నప్పటికీ, అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.

### నగరంలో ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 20)

నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఆదివారం ఉదయం నెహ్రూ యువ కేంద్ర మరియు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుంచి కరెంట్ కార్యాలయం వరకు ఈ సైకిల్ ర్యాలీ దాదాపు 2కిలోమీటర్ల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ అధికారి యతిరాజ్ పాల్గొని ఈ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ అనేది నేడు నిర్వహించటం జరిగింది అని ఈ ర్యాలీ కి దాదాపు 50 మంది యువత పాల్గొన్నారు అని చాలా ఉల్లాసంగా పాల్గొన్నారు అని అన్నారు. ఇలా సైకిల్ తొక్కడం వల్లన అనేక ఆర్యోగ సమస్యలు దరిచేరవు అని అన్నారు. శరీరం చాలా దృఢంగా ఉంటుంది అనేక ప్రయోజనాలు లభిస్తాయి అని అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం ఫిట్ నెస్ కా డోస్ ఆద గంట రోజ్ అని ఈ యొక్క థీమ్ తో ప్రవేశపెట్టింది అని అంటే రోజుకి ఒక అరగంట పాటు ఫిట్నెస్ మీద అంటే శరీరం మీద శ్రద్ధ వహించటంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమాల్లో యువత పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన సందర్భంగా ఒంగోలు పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న బధిరుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ విజనరీ లీడర్, సమాజాన్ని 50 సంవత్సరాల ముందు చూపుతో ఊహించి పరిపాలన చేసే పరిపాలనా దక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భం. ప్రత్యేకించి వజ్రోత్సవ వేడుకలు జరుపుకునే సందర్భం పూర్తి చేసుకుని ఏడు వసంతాలు నిండిన అలాంటి మహనీయుడికి ఈరోజు బధిరుల పాఠశాలలో జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా ప్రత్యేకం" అన్నారు. "మరింత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే, బోడ రామకృష్ణ యాదవ్ గారి జన్మదినం కూడా నేడే కావడం. బధిరుల పాఠశాల పిల్లల సమక్షంలో చంద్రబాబు నాయుడు గారికి కేక్ కటింగ్ చేసి, వారికి శుభాకాంక్షలు తెలియజేసిన విద్యార్థులకు బట్టలు, పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషదాయకమైన విషయం," అని అన్నారు. బాలాజీ మాట్లాడుతూ, "బోడ రామకృష్ణ మరియు చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. వినడానికి, మాట్లాడడానికి మాటలు రావు కానీ వీరిలో ఒక విజ్ఞత ఉంది. ఒక రకమైన సృజనాత్మకత ఏర్పడుతుంది. చంద్రబాబు నాయుడు గారి పుట్టినరోజు అని టీచర్లు చెప్పిందాన్ని చక్కగా అర్థం చేసుకొని, వాళ్లు బాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేయడం చాలా గొప్ప విషయం," అని కొనియాడారు. "ఈ విద్యార్థులకు భవిష్యత్తులో ఏ అవసరం ఉన్నా మా వైపు నుండి సహాయ సహకారాలు అందించుటకు ముందు ఉంటామని" హామీ ఇచ్చారు. "రామకృష్ణ మంచి సమచితమైన నిర్ణయం తీసుకోవడం కొనియాడదగ్గ విషయమన్నారు. ఆ జన్మదిన కానుకల్ని ఎవరికి అందించాలో సరైన టైంలో సరైన నిర్ణయం తీసుకున్నారు," అని ప్రశంసించారు. "అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఇక్కడ జరుపుకోవడం చాలా గొప్ప విషయం. భగవంతుడు మంచి ఆశీస్సులు ఇచ్చి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో మరింత ముందుకు సాగే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నాను. ఇంత గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేసిన రామకృష్ణ యాదవ్‌ను అభినందిస్తున్నాను. మరొక్కసారి బోడ రామకృష్ణ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు," అని డాక్టర్ నూకసాని బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లూరి అశోక్, గుమ్మ గంగరాజు, మారబోయిన గంగరాజు యాదవ్, చల్ల నాగేశ్వరమ్మ, కొండరాజు శ్రీనివాస్ యాదవ్, బంక చిరంజీవి, ద్రవిడ దేశం కృష్ణారావు, రాఘవ రాజు, జాలయ్య, శ్రీనివాస్ యాదవ్, సుబ్రహ్మణ్యం, మారుతీ రావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 21.04.24
సోమవారం



## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల, జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 20)

మార్కాపురం పట్టణంలోని కంభం సెంటర్ నందు మార్కాపురం నెహ్రూ బజారులో గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరం తరుపున ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని (తరువాయి 4లో...)

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# సీఎం చంద్రబాబు ప్రవేశ పెట్టిన పథకాలు

### అనేక రాష్ట్రాలకు ఆదర్శం -ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

### అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఎంపీ మాగుంట





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు ఒంగోలులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు సంయుక్తంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ ఇరవై సంవత్సరాల ముందు చూపు ఉన్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. వరుసగా తొమ్మిదిసార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలవడం, ఎవరికి సాధ్యం కానీ విధంగా నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రవేశ పెట్టిన పథకాలు అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. హైదరాబాద్‌ను ఏవిధంగా అభివృద్ధి చేశారో, హై టెక్ సిటీ ఏవిధంగా అభివృద్ధి చెంది సాఫ్ట్ వేర్ రంగం పురోభివృద్ధి చెందేందుకు చంద్రబాబు బాటలు వేశారని కొనియాడారు. 2047 కల్లా రాష్ట్రంలో పేదరికం ఉండరాదనేది చంద్రబాబు సంకల్పమని, అందుకు అందరూ సహకరించాలని దామచర్ల జనార్దన్ రావు కోరారు. ఒంగోలు ఎంపీ మా గుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 47 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎంతో అనుభవం గడించారని కొనియాడారు. ప్రస్తుతం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు అడుగులు వేశారన్నారు. రానున్న రెండు సంవత్సరాల కాలంలో 10 లక్షల ఉద్యోగాలు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఢిల్లీకి వచ్చిన ప్రతిసారి నా రాష్ట్రానికి ఏం చేస్తారంటూ కేంద్ర మంత్రులు అడుగుతూ ఉంటారని మాగుంట గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతి కోసం 35 వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. (తరువాయి 4లో...)

### మార్కాపురం నియోజకవర్గం అంతటా

# ఘనంగా సిఎం నారా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 20)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు మార్కాపురం నియోజకవర్గం అంతటా ఘనంగా నిర్వహించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఎస్వికెపి కళాశాల క్రీడా మైదానంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, తెలుగుదేశం నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారు మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం ఇదే రోజున చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు మార్కాపురం పట్టణంలోని వేలాది మధ్య ఘనంగా నిర్వహిఒంచామని ఇప్పుడు వారి పుట్టినరోజు వేడుకలు వేలాది ప్రజల మధ్య నిర్వహించటం ఆనందంగా ఉందని అన్నారు. ఆ రోజున మాట ఇచ్చిన మార్కాపురం ప్రత్యేక జిల్లా త్వరలోనే సాకారం అవుతుందన్నారు. దీని ద్వారా అన్ని నగరాలకు దీటుగా మార్కాపురం పట్టణం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే రెండు ఏళ్లలో వెలుగొండ ప్రాజెక్టు పూర్తిచేసి రైతులు కళ్ళల్లో ఆనందం చూస్తామని దీని ద్వారా రైతులు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. 3వ రోజున కూడా ఒంగోలు జాతి వృషభ రాజుల పోటీలు సీనియర్ విభాగంలో రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల అన్నదానాలు, పండ్ల పంపిణీ కార్యక్రమం భారీ ఎత్తున చేపట్టారు. (తరువాయి 4లో...)



# భూమి ఆక్రమించారని చెప్పడం అవాస్తవం

### ప్రముఖ న్యాయవాది ఉడుముల లక్ష్మిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 20)

అధికార పార్టీ అండదండలతో భూ ఆక్రమణకు పాల్పడ్డారని వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలు అవాస్తవమని ప్రముఖ న్యాయవాది ఉడుముల లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పొదిలిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అందుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆధారాలతో తెలిపారు. 1965వ సంవత్సరంలో తన తండ్రి ఉడుముల నరసారెడ్డి చినారికట్ల గ్రామ సర్వే నెంబర్ 78/2లో ఒక ఎకరం భూమిని కొనుగోలు చేశారన్నారు. తన తండ్రి మరణానంతరం తనతో పాటు తన సోదరుడు ఉడుముల దశరథ రామిరెడ్డి అనుభవిస్తున్నామని చెప్పారు. 2021వ సంవత్సరంలో ఉడుముల జగన్మోహన్ రెడ్డి మా భూమిని ఆక్రమించుటకు ప్రయత్నించగా తాము పొదిలి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా వేసి ఇంజక్షన్ ఉత్తర్వులు పొంది అనుభవిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఉడుముల జగన్మోహన్‌రెడ్డి తమ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుండగా ఆ మేరకు కొనకనమిట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు రిజిస్టర్ చేశారన్నారు. అయితే ఈనెల 19వ తేదీన ఉడుముల జగన్మోహన్‌రెడ్డి తాము అధికార పార్టీ నాయకుల అండదండలతో భూమిని ఆక్రమించామని వివిధ వార్తా పత్రికల్లో తప్పుడు కథనాలు రాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. 2021 వరకు ఉడుముల జగన్మోహన్‌రెడ్డి హైదరాబాదులో వ్యాపారాలు చేసుకుంటూ ఇక్కడికి వచ్చి అందరి భూములను కబ్జా చేస్తున్నారని, ఈ క్రమంలో తమ భూమిని కూడా ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఉడుముల జగన్ మోహన్‌రెడ్డి విషయం చిన్నారికట్ల గ్రామంలో ఎవరిని అడిగిన చెబుతారన్నారు. తమకు ఎవరి భూమి ఆక్రమించుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, మాజి కొనకనమిట్ల మండల టిడిపి అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ నాయకుల అండదండలతో భూమిని ఆక్రమించారని చెప్పడం అవాస్తవమన్నారు. తెలుగుదేశం పార్టీకి, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.






# మార్కాపురం నియోజకవర్గం అంతటా ఘనంగా సిఎం నారా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



















## సీఎం చంద్రబాబు ప్రవేశ పెట్టిన పథకాలు



రెండేళ్లలో అమరావతిని పూర్తి చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ కూడా అంగీకరించారని తెలిపారు. ఒంగోలు లో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ రావడం వెనక ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు వినుకొండ సుబ్రహ్మణ్యం, నగర పార్టీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, వైవీ సుబ్బారావు,యక్కల తులసిరావు, మంత్రి శ్రీనివాసరావు, గోగినేని రామారావు, సింగరాజు రాంబాబు, తాత ప్రసాద్, బోడపాటి వెంకట్, మహిళా నాయకురాళ్ళు ఆర్ల వెంకటరత్నం, కే, కుసుమ కుమారి, బీరం అరుణ రెడ్డి, నాలం నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల, జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్‌లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు ప్రజలకు చల్లటి మజ్జిగ ను స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, బెల్లంకొండ గోపి, షఫీ, ప్రసాద్, గుండెబొమ్ము శ్రీను, బెల్లంకొండ రామకృష్ణ, కంబం వెంకట రమణ, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, ఆవుల వెంకట్, ఆదినారాయణ, వెంకట నారాయణ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.





# అంబేద్కర్ ఆశయాలను గౌరవిస్తున్నది బీజేపీయే ఆదోని ఎమ్మెల్యే పార్ధసారథి






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 20)

నెల్లూరు నగరంలోని గోమతి నగర్, ఇంద్రావతి మినీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మేధావుల సదస్సులో భారతరత్న అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. భారతరత్న అంబేద్కర్ ఆశయాలను గౌరవిస్తున్నది బీజేపీయేనని ఆదోని ఎమ్మెల్యే పార్ధసారథి అన్నారు. ఆదోని ఎమ్మెల్యే, బీజేపీ నేత డాక్టర్ పి వి పార్ధసారథి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "జాతి గర్వించదగ్గ మహనీయుడు అంబేద్కర్ అని అడుగడుగునా అవమానపరిచిన పార్టీ కాంగ్రెస్ అని ఆయనను చట్టసభల్లో అడుగు పెట్టకుండా ఓడించింది,మంత్రి పదవికి అర్థాంతరంగా రాజీనామా చేయాల్సిన పరిస్థితికి గురిచేసింది కాంగ్రెస్ పార్టీ యే అని గుర్తుచేశారు. ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో చేయడానికి నిరాకరించి, ఆయన భార్యకు ఖర్చుల బిల్లులు పంపిన దుర్మార్గపు చరిత్ర కాంగ్రెస్‌దే. ఆయనను ఓడించిన వ్యక్తికి పద్మభూషణ్ ఇవ్వడం దారుణం. నెహ్రూ, ఇందిరా గాంధీలు తామే తాము భారతరత్నగా ప్రకటించుకున్నారు కానీ అంబేద్కర్‌కి ఇవ్వలేదు. అంబేద్కర్‌ని నిజంగా గౌరవించింది బీజేపీ మాత్రమే. 1989లో అటల్ బిహారీ వాజపేయి గారు చేసిన ప్రతిపాదనతోనే ఆయనకు భారతరత్న లభించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంబేద్కర్ పుట్టిన, చదివిన, బౌద్ధ దీక్ష తీసుకున్న, మరణించిన, అంత్యక్రియలు జరిగిన ప్రాంతాలను పంచ తీర్థాలుగా ప్రకటించి అక్కడ స్మారకాలు నిర్మించారు. రాజ్యాంగాన్ని తమ కుటుంబ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ అనేకసార్లు సవరించింది. కానీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేసిన ఎనిమిది రాజ్యాంగ సవరణలు అన్ని సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసమే. బీసీ రిజర్వేషన్లను ఎప్పటికప్పుడు అడ్డుకున్నది కాంగ్రెస్. న్యాయవ్యవస్థను తమ స్వప్రయోజనాలకు వాడుకుంది. నిజాయితీ గల న్యాయమూర్తులను బదిలీల పేరుతో వేధించింది."ఇకపై బీజేపీ కార్యకర్తలందరూ ఈ చరిత్రను, నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పార్ధసారథి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నారు. అన్ని వర్గాలకూ సమన్యాయం జరుగుతోంది. మోదీ పాలనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని బీజేపీ కార్యకర్తలు తిప్పికొట్టాలి. ప్రజలకు నిజాలు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి,, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ డి విల్సన్ , కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ ఏవీ రెడ్డి, సందీప్ కిషన్, అడ్వకేట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమల, భరత్ కుమార్ యాదవ్, ఆంజనేయ రెడ్డి,,ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు, , ఆంజనేయ రెడ్డి, పుట్లూరు శ్రీనివాసులు, పెంచలయ్య, నరసింహనాయుడు, నారాయణ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శిలు గడ్డం విజయకుమార్, యరబోలు రాజేష్, జిల్లా కార్యదర్శిలు దాసరి ప్రసాద్, చిలక ప్రవీణ్,ఓబిసి మోర్చాజోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్, గిరి కుమార్ గౌడ్, రాఘవేంద్ర,కరణం సుభాషిని, కుప్ప,ప్రసన్న అశోక్ , వినయ్ నారాయణ,మారం విజయలక్ష్మి, మండల అధ్యక్షులు మదన్, పద్మ, వెంకటేష్, మింగ కిరణ్, కైలాసం శ్రీనివాసుల రెడ్డి,బాలయ్య గౌడ్, యాకసిరి ఫణి రాజు , ప్రవీణ రెడ్డి, పిడుగు లోకేష్, ముని సురేష్, డాక్టర్లు, లెక్చరర్లు, మరియు న్యాయవాదులు ఇతర నాయకులు పాల్గొన్నారు. జరిగాయి. ఆదోని ఎమ్మెల్యే, బీజేపీ నేతడాక్టర్ పి వి పార్ధసారథి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి గర్వించదగ్గ మహనీయుడు అంబేద్కర్ అని అడుగడుగునా అవమానపరిచిన పార్టీ కాంగ్రెస్ అని ఆయనను చట్టసభల్లో అడుగు పెట్టకుండా ఓడించింది,మంత్రి పదవికి అర్థాంతరంగా రాజీనామా చేయాల్సిన పరిస్థితికి గురిచేసింది కాంగ్రెస్ పార్టీ యే అని గుర్తుచేశారు,ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో చేయడానికి నిరాకరించి, ఆయన భార్యకు ఖర్చుల బిల్లులు పంపిన దుర్మార్గపు చరిత్ర కాంగ్రెస్‌దే. ఆయనను ఓడించిన వ్యక్తికి పద్మభూషణ్ ఇవ్వడం దారుణం. నెహ్రూ, ఇందిరా గాంధీలు తామే తాము భారతరత్నగా ప్రకటించుకున్నారు కానీ అంబేద్కర్ కి ఇవ్వలేదు.అంబేద్కర్ ని నిజంగా గౌరవించింది బీజేపీ మాత్రమే. 1989లో అటల్ బిహారీ వాజపేయి చేసిన ప్రతిపాదనతోనే ఆయనకు భారతరత్న లభించింది. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంబేద్కర్ పుట్టిన, చదివిన, బౌద్ధ దీక్ష తీసుకున్న, మరణించిన, అంత్యక్రియలు జరిగిన ప్రాంతాలను పంచ తీర్థాలుగా ప్రకటించి అక్కడ స్మారకాలు నిర్మించారు. రాజ్యాంగాన్ని తమ కుటుంబ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ అనేకసార్లు సవరించింది. కానీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేసిన ఎనిమిది రాజ్యాంగ సవరణలు అన్ని సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసమే. బీసీ రిజర్వేషన్లను ఎప్పటికప్పుడు అడ్డుకున్నది కాంగ్రెస్. న్యాయవ్యవస్థను తమ స్వప్రయోజనాలకు వాడుకుంది. నిజాయితీ గల న్యాయమూర్తులను బదిలీల పేరుతో వేధించింది.ఇకపై బీజేపీ కార్యకర్తలందరూ ఈ చరిత్రను, నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్యే పార్ధసారథి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నారు. అన్ని వర్గాలకూ సమన్యాయం జరుగుతోంది. మోదీ గారి పాలనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని బీజేపీ కార్యకర్తలు తిప్పికొట్టాలి. ప్రజలకు నిజాలు వివరించాలిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి,, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ డి విల్సన్ , కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ ఏవీ రెడ్డి, సందీప్ కిషన్, అడ్వకేట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమల, భరత్ కుమార్ యాదవ్, ఆంజనేయ రెడ్డి,,ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు, , ఆంజనేయ రెడ్డి, పుట్లూరు శ్రీనివాసులు, పెంచలయ్య, నరసింహనాయుడు, నారాయణ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శిలు గడ్డ%శీ% విజయకుమార్ , యరబోలు రాజేష్, జిల్లా కార్యదర్శి లు దాసరి ప్రసాద్, చిలక ప్రవీణ్,ఓబిసి మోర్చాజోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్, గిరి కుమార్ గౌడ్, రాఘవేంద్ర,కరణం సుభాషిని, కుప్ప,ప్రసన్న అశోక్ , వినయ్ నారాయణ,మారం విజయలక్ష్మి, మండల అధ్యక్షులు మదన్, పద్మ, వెంకటేష్, మింగ కిరణ్, కైలాసం శ్రీనివాసుల రెడ్డి,బాలయ్య గౌడ్, యాకసిరి ఫణి రాజు , ప్రవీణ రెడ్డి, పిడుగు లోకేష్, ముని సురేష్, డాక్టర్లు, లెక్చరర్లు, న్యాయవాదులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 20)

నవ్యాంధ్ర రథసారథి, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, ముఖ్యమంత్రిగా 14 ఏళ్ళు, ప్రతిపక్షనేతగా 15 ఏళ్ళు పనిచేసిన అనుభవమున్న ఏకైక నేత, తన అపార అనుభవంతో ఆంధ్రప్రదేశ్‌కు పూర్వ వైభవం తీసుకు రాగల పరిపాలనా దక్ష్యులు మా ప్రియతమ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి కి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ప్రకాశం జిల్లా శాఖ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కమ్మ మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ హిమజ, అదన ప్రధాన కార్యదర్శిగా టి దిలీప్ చక్రవర్తి కోశాధికారిగా బివిఎస్ గుణ ప్రసాద్ లతోపాటు 8 మంది ఉపాధ్యక్షులు, 8 మంది కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ఎంపిక చేయడం జరిగింది ఎన్నికల అధికారిగా సిహెచ్. శ్రావణ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంపర్క అధికారి కే వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.




## తెలుగు వారి మేధస్సును ప్రపంచానికి
# చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి చంద్రబాబు

### అలుపెరగని పోరాట యోధుడు, నిత్య శ్రామికుడు చంద్రబాబు
### రాజకీయంగా నష్టపోయినా పర్లేదు కానీ,రాష్ట్రం మాత్రం నష్టపోకూడదనేదే అయన ఆలోచన








(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 20)

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా కోవూరులోని చేజర్ల వేంకటేశ్వర రెడ్డి కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల సమస్యల కోసం పనిచేస్తున్న నిత్య శ్రామికుడు ,పోరాట యోధుడు చంద్రబాబు నాయుడు అన్నారు. భవిష్యత్తు అవసరాలపై అవగాహనతో, ముందుచూపుతో నిర్ణయాలు తీసుకొని,వాటిని అమలుపరిచిన పాలనాధ్యక్షుడు చంద్రబాబు అన్నారు. చంద్రబాబు నాయుడు నేటి తరాలు గురించే కాకుండా భవిష్యత్తు తరాలు గురించి కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటారు.గతములో ముందు చూపుతో అయన తీసుకున్న నిర్ణయాల వలన వస్తున్న సంపద తోటే ఈరోజు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు నడుస్తున్నాయన్నారు. ఈరోజు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రతి గ్రామం నుంచి కూడా దేశ,విదేశాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసే వారు ఉన్నారంటే, దానికి కారణం చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా, లెక్క చేయకుండా ఐ టి రంగాన్ని అభివృద్ధి చేయడమే, రాజకీయంగా నష్టపోయినా పర్లేదు కానీ,రాష్ట్రం మాత్రం నష్టపోకూడదనేదే అయన ఆలోచన అన్నారు. ఆయన ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దేశంలోనే మొదటి సరిగా రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు తెచ్చారని పేర్కొన్నారు. అది ఆరోజు తెలుగుదేశం పార్టీకి రాజకీయంగా నష్టం చేసినప్పటికీ,ఆ తర్వాత దేశమంతా ఆ సంస్కరణలు అమలు చేశారు.నేడు విద్యుత్ రంగం ఈ విధంగా ఉందంటే దానికి నాడు చంద్రబాబు తెచ్చిన సంస్కరణలె కారణమని తెలిపారు. ఈ విధంగా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో చేపట్టిన అనేక కార్యక్రమాలు దేశానికే దిక్సూచిగా నిలిచాయన్నారు. చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఆయనకు కోవూరు ప్రజల తరుపున,పార్టీ నాయకులు,కార్యకర్తల తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ,వారు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ వారికి భగవంతుడు అయు,ఆరోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ, ఆయనకు మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతంగి రాము, ఇంటూరి విజయ్ కుమార్, ఇందుపూరు మురళీ కృష్ణరెడ్డి, బుదవరపు శివకుమార్, కుక్కంటి గోపాల్, గొర్రిపాటి నరసింహ, సజ్జా అశోక్, అజిగంటి రమణయ్య, తిరువాయిపాటీ వేణుగోపాల్,సోనగిరి సుబ్బరామయ్య, నిమ్మకాయల రమేష్, చల్లా సూర్య, చల్లా మురళీ, గేమిడి శివకుమార్, బొడ్డు శ్రీను, తాళ్ళపాక లక్ష్మయ్య, పుల్లూరు మదన్, కాకి భగవాన్, పడవల శ్రీనివాసులు, ఉక్కెం మల్లికార్జున, గుంజి శ్రీహరి, గోనెల శ్రీహరి, గోనెల శ్రీనివాసులు, ఎస్‌కే మాబాష, వేమయ్య, పూల యశ్వంత్, మన్నెపల్లి పృధ్వీ, తదితరులు పాల్గొన్నారు.

## పప్పు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిఎం నారా చంద్రబాబు జన్మదిన వేడుకలు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు 27వ డివిజన్ యూనిట్ ఇంచార్జి పప్పు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్బంగా ఈ ఆదివారం 27వ డివిజన్‌లో సీతారాంపురం వినాయకుడి గుడి వద్ద తెలుగుదేశం జెండా వద్ద కేక్ కటింగ్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. పప్పు శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన నాయకులు , కూటమి సభ్యులు, క్లస్టర్ పాలూరి వెంకటేశ్వర్ రెడ్డి, బూత్ ఇన్చార్జ్ వాకట వెంకటేష్, జనసేన నక్కా ప్రసాద్, నెలమల్లీ రవి,కోనీకీ బాలకోటయ్య, వాసా ప్రభాకర్, కె.సాయి,ఎన్.భాస్కర్. టి. ప్రసాద్,మాధవ్, మునేరు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంటను కలిసిన దర్శి టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)

ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకుని పూర్తి ఆరోగ్యంతో తిరిగి వచ్చిన సందర్భంగా ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. ఆమె వెంట డాక్టర్ లలిత్ కుమార్, ఏఎంసీ చైర్మన్ దానం సుబ్బారావు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అగ్నిమాపక కేంద్రంలో ముగింపు కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)

అగ్నిమాపక వారోత్సవాలు- 2025 కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీన ఒంగోలు అగ్నిమాపక కేంద్రంలో ముగింపు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రజలు, రిటైర్డ్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంనకు వచ్చిన వారికి వారోత్సవాలలో భాగంగా కరపత్రములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక అధికారి కె శ్రీకాంత్‌రెడ్డి, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వి శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు·





# రాష్ట్రానికి మంచి భవిష్యత్తు అందించే సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు


**సీఎం చంద్రబాబు దీర్ఘాయుష్షు కోరుతూ చేపట్టిన మహా హోమం విజయవంతం**
**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.**
**వేలాదిగా హాజరైన టిడిపి కార్యకర్తలు, నాయకులు**
**నవ నది జలాలు, సప్త కలశాలతో శాస్త్రోక్తంగా హోమ క్రతువు**
**ఆత్మకూరులో అంగరంగ వైభవంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు**
**వేద విద్య అభ్యసించిన వేద పండితులకు ప్రతినెల రూ. 3000 సంభావన**
**రాష్ట్రంలో 599 మందికి నెలకు 3 వేల చొప్పున జనవరి,ఫిబ్రవరి,మార్చి నెలలకు రూ. 53.91 లక్షలు పంపిణీ**
**దేవాదాయ శాఖలో 95 శాతం మేర ఎన్నికల హామీలు నెరవేర్చాం**
**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 20)
అపారమైన అనుభవం, సమర్ధవంతమైన పాలనతో రాష్ట్రానికి మంచి భవిష్యత్తు అందించే ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, ఆయనకు దీర్ఘాయుష్షు ప్రసాదించాలని కోరుతూ చేపట్టిన మహా హోమం విజయవంతంగా జరిగిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ఆదివారం ఉదయం ఆత్మకూరు పట్టణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేలాదిమంది టిడిపి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు ఆత్మకూరు పట్టణం మార్కెట్ యార్డ్ ఆవరణలో తరలిరాగా ఆగమ శాస్త్ర పండితులు, దేవాదాయ శాఖ అధికారులు సమక్షంలో సీఎం చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు దీర్ఘాయుష్షును కోరుతూ అత్యంత వైభవంగా మహా హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి మంచి భవిష్యత్తును అందించే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని, ఆయనకు సంపూర్ణమైన ఆయుష్షును ప్రసాదించాలని, ప్రపంచంలోని తెలుగు వారందరికీ, సుదీర్ఘకాలం రాష్ట్రానికి ఆయన సేవలు అందించాలని ఈ మహా హోమాన్ని చేపట్టినట్లు చెప్పారు. నవ నది జలాలతో సప్త కలశాలతో శాస్త్రోక్తంగా ధన్వంతరీ మాతను వేడుకుని సకల పూజా కార్యక్రమాలతో ఈ హోమ క్రతువును విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ హోమ ఫలితం సంపూర్ణంగా చంద్రబాబు నాయుడుకి దక్కాలని ప్రతి ఒక్కరూ




ఆశీస్సులు అందించినట్లు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన సుమారు 8000 మంది పేదలకు వస్త్రాలు పంపిణీ చేశామని, ప్రతి ఒక్కరికి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డును అందించే అరుదైన కార్యక్రమాన్ని కూడా చేపట్టినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరికి అన్నప్రసాదాలు అందించినట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు శాసనసభ్యుడిగా, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధిగా, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా ఇంతటి మహాభాగ్యం తనకు లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆనం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు అప్పజెప్పిన దేవాదాయ శాఖ మంత్రి బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆనం రామనారాయణ రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు.

ఎన్నికల మేనిఫెస్టోలో దేవాదాయ శాఖకు సంబంధించి ఇచ్చిన హామీలను 95 శాతం మేర అమలు చేసామని చెప్పారు. వేద పారాయణం చేసి ఖాళీగా ఉన్న వేద పండితులకు నెలకు 3000 చొప్పున సంభావన అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తర్వులు ఇచ్చినట్లు చెప్పారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని సీఎం జన్మదిన సందర్భంగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఆగమ శాస్త్రం చదివి సర్టిఫికెట్ కలిగిన 599 మందికి నెలకు 3 వేల చొప్పున జనవరి,ఫిబ్రవరి,మార్చి నెలలకు 53,91,000 సంభావన వారి ఖాతాలకు జమ చేసినట్లు మంత్రి చెప్పారు. హైందవ సంస్కృతి, సనాతన ధర్మం, ఆగమ శాస్త్రాలను గౌరవిస్తూ రాష్ట్రంలో ఆలయాల పవిత్రతను కాపాడటమే లక్ష్యంగా దేవాదాయ శాఖలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకల్లో పాల్గొని సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీస్సులు అందించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆగమ పండితులు ప్రతి ఒక్కరికి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దేవాదాయ శాఖ జోనల్ అధికారి, శ్రీకాళహస్తి ఈవో బాపిరెడ్డితో కలిసి వేద పండితులకు సంభావన చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, గిరినాయుడు, ధనుంజయ రెడ్డి, వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, వేలాది టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## కొండపిలో స్విమ్మింగ్ పూల్ ప్రారంభం







(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 20)
కొండపిలోని పొదిలి రోడ్డులో వెంకటేశ్వర స్విమ్మింగ్ పూల్ జాళ్ళపాలెం గ్రామానికి చెందిన సూరపు ఏడు కొండల రెడ్డి నూతనంగా ప్రారంభించారు. ఈ స్విమ్మింగ్ పూల్‌కి ఉదయం 6 సాయంత్రం 7:00 వరకు స్విమ్మింగ్ చేయటానికి అందుబాటులో ఉంటుందని ప్రతి చిన్నారికి గంటకు 50, పెద్దవారికి గంటకు వంద రూపాయలు ప్రవేశ రుసుముగా వసూలు చేస్తున్నారు. రెండు లక్షల లీటర్ల సామర్థ్యంతో 60 సెంట్లు స్థలంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేశారు. ఒకేసారి రెండు వందల మంది స్విమ్మింగ్ చేయవచ్చునని నిర్వహకులు తెలిపారు. చుట్టుపక్కల 40 గ్రామాల ప్రజలు చిన్నపిల్లలు తల్లిదండ్రులు విద్యార్థులకు పరీక్షలు అయిపోయి. వేసవి సెలవులు కావడంతో అధిక సంఖ్యలో సిమ్మింగ్ చేయటానికి ఆసక్తి చూపుతున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో రోజుకి 500 మంది స్విమ్మింగ్ చేయటానికి వస్తున్నట్టు స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు తెలిపారు. స్విమ్మింగ్ వచ్చే చిన్నారులకు వాటర్ కళ్ళల్లోకి పోకుండా ఉండటానికి కళ్ళజోళ్ళు వాటర్ బెలూన్‌లు, డ్రెస్సింగ్ రూములు ఏర్పాటు చేశామన్నారు.

## కేక్ కట్ చేసిన ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 20)
ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా పామూరు పట్టణ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మిత్రులు పాల్గొన్నారు.

## కంభం పట్టణంలో ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 20)
కంభం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోటశ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు తోట వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్థికంగా కుంగిపోయి.. అభివృద్ధి అగమ్యగోచరంగా తయారై శాంతిభద్రతలు క్షీణించిపోయిన ఒక రాష్ట్ర ప్రగతిని పునర్జీవింప చేయడం నారా చంద్రబాబు నాయుడు లాంటి నాయకుడికి మాత్రమే సాధ్యమని అటువంటి పాలనాదక్షునికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చంద్రబాబు నాయడు విజన్, నిరంతరం పనిలో చూపే ఉత్సాహం అద్భుతం. భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి అందుకు అనుగుణంగా వ్యవస్థలను నడిపించే విధానం స్ఫూర్తిదాయకమని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ బీజేపీ మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



(షణ్ముఖ వెలుగు, , ఏప్రిల్ 20)
పెట్లూరు గ్రామంలో శ్రీ సహజానంద పబ్లిక్ స్కూలులో స్వర్గీయ అడ్డాల పద్మావతి జ్ఞాపకార్థం ఆదివారం గుంటూరు జిల్లా పెద కాకాని వద్ద గల శంకర కంటి వైద్యశాల హాస్పిటల్ హెరి సౌజన్యముతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సహజానంద కరస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరానికి 796 మంది కంటి శుక్లాల పరీక్ష చేయించుకున్నారని వారిలో 540 మంది కంటి శాస్త్ర చికిత్సకు ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీనిజ, డాక్టర్ మహిత, డాక్టర్ శృతిక, వైద్య బృందంతో పాటు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ఘనంగా ఈస్టర్ పర్వదిన ప్రార్థనలు




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 20)
మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక తెలుగు బాప్టిస్ట్ చర్చిలో వేకువజాము నుంచే సుత్తి గీతాలు ఆలపించి కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థన చేశారు. పాస్టర్ చుండి ప్రభాకర్ ఈస్టర్ ప్రాముఖ్యత గురించి బోధిస్తూ క్రీస్తు సర్వలోక పాపుల నిమిత్తం సిలువలో బలియాగం అయ్యాడన్నారు. క్రీస్తు శుభ శుక్రవారం రోజున మానవుల పాపాల నిమిత్తం సమాధి కావడి, మూడవ రోజైన ఆదివారం పునరుత్థాన శక్తితో సజీవంగా తిరిగి లేచాడన్నారు. అనంతరం ప్రార్థనలో పాల్గొన్న విశ్వాసులకు అల్పాహారం అందించారు.



## వైసీపీ సీనియర్ నాయకుడు మృతి పలువురు సంతాపం

**ఫోన్లో కుటుంబ సభ్యులను పరామర్శించిన వైఎస్ జగన్**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 20)
కావలి నియోజకవర్గానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు దామిశెట్టి శ్రీనివాసులునాయుడు ఆదివారం మృతి చెందారు. ఆయన గుండెపోటుతో కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోనూ, వైసీపీలోను వివిధ పదవులు అనుభవించారు. విషయం తెలుసుకున్న పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోన్‌లో కుటుంబ సభ్యులను ప్రమర్శించి విషయం తెలుసుకున్నారు.



# డీఎస్సీని పూర్తి చేయకపోతే వైసీపీ ఉద్యమిస్తుంది

## హెచ్చరించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 20)

తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపాత్రికేయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మెగా డీఎస్సీ పై ఏవో కుంటి సాకులు చెబుతూజాప్యం చేస్తూ వచ్చింది. దీనిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలితోపాటుఅనేక పోరాట వేదికల్లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాటం చేసిందన్నారు. దాదాపుగా 11 నెలల తర్వాత నేడు చంద్రబాబు నాయుడు పుట్టినరోజు కానుక అంటూ నోటిఫికేషన్ విడుదల చేస్తున్నారనే మెహర్బానీ ప్రకటనలపై మండిపడ్డారు. మొత్తానికి ప్రభుత్వం 16,347 పోస్టులతో డీఎస్సీ ఇవ్వడాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని, అయితే ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీభర్తీ ప్రక్రియను రాబోయే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేయాలన్నారు. లేనిపక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమం చేపడతుందని హెచ్చరించారు. ఆగ మేఘాలపై ఎస్సీ వర్గీకరణ బిల్లును పూర్తి చేయడం చూస్తుంటే ఈ బిల్లుపై ఎస్సీ సంఘాల ప్రతినిధులకు పలు అనుమానాలు ఉన్నాయన్న భావన కలుగుతుందన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ లో ప్రభుత్వం ఎప్పటిలోగా నియామక ప్రక్రియ పూర్తి చేస్తుందో పేర్కొనకపోవడం నిరుద్యోగులను గందరగోళానికి గురిచేయడమేనన్నారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జి ఓ నెంబర్ 117 తీసుకువచ్చి ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా విధానానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 117 జీవో రద్దు చేస్తామని చెప్పి ఆ హామీను అమలు చేయకుండానేమోడల్ ప్రైమరీ స్కూల్ కాన్ సెప్ట్ ను తీసుకువచ్చి, ప్రైమరీ స్కూల్, అప్పర్ ప్రైమరీ స్కూల్ వ్యవస్థలను పూర్తిగా రద్దు చేసే పరిస్థితి తీసుకువచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామీణ ఆడపిల్లలు ఇంటర్మీడియట్ విద్యకు దూరం కాకూడదనే సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి 510 హై స్కూల్ ప్లస్‌లను తీసుకువచ్చారని తెలిపారు. హై స్కూల్ ప్లస్ విధానం ద్వారాఎంతో కాలం నుంచి ప్రమోషన్లు లేక ఇబ్బందులు పడుతున్న 8, 800 మంది స్కూల్ అసిస్టెంట్స్‌కు పీజీటీలు గా పదోన్నతులు కల్పించడం జరిగిందన్నారు. ఈరోజు హై స్కూల్ ప్లస్ లు అన్ని రద్దు చేసే దిశగా కూటమి ప్రభుత్వం వ్యవహరించడం మూర్ఖత్వమేనని మండిపడ్డారు. ఇలా జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలతో విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలికితే ఈరోజు కూటమి ప్రభుత్వం వాటన్నిటిని రద్దు చేసే దిశగా ఆలోచనలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రధానంగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రక్రియ సజావుగా సాగుతుందా లేదా అన్న అనుమానాలు కలగడానికి చంద్రబాబె ప్రధాన కారణమన్నారు. చంద్రబాబు నాయుడు గతంలో అధికారంలో ఉండగా 98 ,2008,2018,2022 డిఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చి వాటిని భర్తీ చేయకుండా మధ్యలోనే నిలిపివేసి నిరుద్యోగులను నట్టేట ముంచారని ఆరోపించారు.ఆయా డియస్సిలో అన్యాయం జరిగిన 15008 మందికిటీచర్ పోస్టులు ఇచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిదని గుర్తు చేశారు. అలాగే గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే నోటిఫికేషన్ ద్వారా 1,36,000 సచివాలయ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులకు అండగా నిలిచారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఒక్క టీచర్ పోస్టు ఇవ్వలేదని టిడిపి చేస్తున్న అసత్య ప్రచారాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారనిగత 5 సంవత్సరాలలోజగన్మోహన్ రెడ్డి నాలుగు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని ఇది జగన్మోహన్ రెడ్డి కి నిరుద్యోగులు పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాంఅని ఇచ్చిన హామీపూర్తిగా గాలికొదిలేసిందని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఇస్తామన్న 3 వేల రూపాయల నిరుద్యోగ భృతిఏమైందో చంద్ర బాబు, లోకేష్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ నాటికి డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి కాకపోతే నిరుద్యోగులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమ బాట పడుతుందని ఘాటుగా హెచ్చరించారు.

## కంభం పట్టణంలోని అర్బన్ కాలనీలో సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 20)

కంభం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జేడీ బాబు ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ బాబు మాట్లాడుతూ ఆర్థికంగా కుంగిపోయి. అభివృద్ధి అగమ్యగోచరంగా తయారై.. శాంతిభద్రతలు క్షీణించిపోయిన ఒక రాష్ట్ర ప్రగతిని పునర్జీవింప చేయడం నారా చంద్రబాబు నాయుడు లాంటి నాయకుడికి మాత్రమే సాధ్యమని అటువంటి పాలనాదక్షునికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చంద్రబాబు నాయడు నిరంతరం పనిలో చూపే ఉత్సాహం అద్భుతమని వ్యవస్థలను నడిపించే విధానం స్ఫూర్తిదాయకమని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంభం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

## 21న సాధారణ సర్వసభ్య సమావేశం

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఏప్రిల్ 20)

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ ఆవరణలో ఈనెల 21వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందని ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి ప్రతి ఒక్క శాఖ అధికారులు జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, ఎంపీపీ, ఎంపీటీసీలు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆయన కోరారు.

## 23వ డివిజన్‌లో ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఆదివారం 23వ డివిజన్‌లో కేక్ కట్ కార్యక్రమాన్ని రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వల్లేటి పవన్ కుమార్, సెక్రటరీ అక్బర్ బాషా, కార్యదర్శులు కే హనుమంతరావు, బూత్ కన్వీనర్ రాము, సుధీర్, సిద్దు, షఫీ, సుబ్బు, వాయిల మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సిఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 20)

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు అధ్యక్షతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ దామచర్ల ఆంజనేయులు మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు మాట్లాడుతూ దార్శనికత, కృషి, పట్టుదల, అంకితభావం ఉన్న అరుదైన నాయకుడు,నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతూ, చంద్రబాబు నాయుడు ఎన్నో విజయాలు సాధించారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన పరిపాలనా విధానాలు, సంస్కరణలు ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయి. ప్రజల నాడిని పసిగట్టగల నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు.భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో, సమసమాజ మానవత్వపు భావనలతో వెనుకడుగు వేయని పోరాటపటిమతో, సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే అధినేత, తెలుగు వెలుగు నారా చంద్రబాబు నాయుడు నేడు 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న ఆయన రాజకీయ ప్రస్థానం ఒక సుదీర్ఘ గాథ రాజకీయాల్లో కొనసాగుతూఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, తనదైన ముద్ర వేశారు. ఆయన రాజకీయ చతురత, పరిపాలనా దక్షత, ప్రజలను మెప్పించే వాక్చాతుర్యం ఆయనను ఒక ప్రత్యేక నాయకుడిగా నిలిపాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్, మండల నాయకులు కర్ణ కోటిరెడ్డి, పిల్లి వెంకటనారాయణ, కొండ్రగుంట నరసయ్య, మోరుబోయిన మాల్యాద్రి, మండవ మురళి, అనుమోలు సుధాకర్, తిరుపాలు, ఎస్టీ సెల్ కార్యదర్శి రాపూరి కోటేశ్వరమ్మ, మన్యం మల్లికార్జున, ఉన్నం శ్రీనయ్య, బాలకృష్ణారెడ్డి, పాతూరు కోటయ్య, మండలంలోని టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 20)

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలు మేరకు ఉలవపాడు పంచాయతీ తెలుగుదేశం పార్టీ



ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు జరిగాయి. ముందుగా పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు అంచుపోగు వాసు మండల మహిళా అధ్యక్షురాలు సన్నెబోయిన ప్రభావతి, పార్టీ నాయకులు తొట్టెంపూడి మాల్యాద్రి, వెల్డింగ్ ఖాదర్, ఎండి కరీం, బొడ్డు ప్రసాద్, రావినూతల రమేష్, అమ్మనబోలు రమేష్, ఎస్కే బాబు, యానాది, మాల్యాద్రి, శ్రీనివాసులు, రాచగల్లు శివ, మాధవ, కోటేశ్వరరావు షాజహాన్, శ్రీరాములు, దార్ల కోటేశ్వరరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు భోజన సదుపాయం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆదేశానుసారం టిడిపి జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఒంగోలు ఐటిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒంగోలు నగరంలోని బొమ్మరిల్లు అనాధశ్రమం నందు అనాధ పిల్లలకు భోజన సదుపాయం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి గోపు వీరాంజనేయులు, ఒంగోలు నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు మన్నేపల్లి హరికృష్ణ, ఒంగోలు ఐటిడిపి అధ్యక్షులు శిఖాకొల్లి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి ఓట్ల భార్గవ్ సాయి, కొత్తపట్నం మండల ఐటిడిపి అధ్యక్షులు వాయల మల్లిఖార్జున, ఐటిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.






# 50 ఏళ్లు ప్రజలకే అంకితం చేసిన జననేత చంద్రబాబు

## వినుకొండలో ఘనంగా సీఎం చంద్రబాబు వజ్రోత్సవ జన్మదిన వేడుకలు








(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 20)

75వసంతాల జీవితంలో 5దశాబ్దాలు పూర్తిగా ప్రజల సేవకే అంకితం చేసిన జననేత, అభివృద్ధి స్వాప్నికుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కొనియాడారు. నాల్గోసారి ఆయన ముఖ్యమంత్రి కావడం ఆంధ్రరాష్ట్రం, తెలుగువారు చేసుకున్న అదృష్టమని. రాజకీయాల్లో గొప్ప సంస్కరణల పథగామి అంటూ సీఎం చంద్రబా బుకి 75వ జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలను వినుకొండలో జీవీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీనివాస నగర్ లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రి లో ఏపీ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ముస్తాక్ అహ్మద్ తో కలిసి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం విఠంరాజుపల్లి సమీపంలోని సెయింట్ ఆన్స్ ఉషోదయ మానసిక వికలాంగుల పాఠశాలలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీఎం చంద్రబాబు పేరిట జీవీ ఆంజనేయులు విద్యార్థులకు అన్నదానం చేశారు. వినుకొండ బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ రాష్ట్రాభివృద్ధి, తెలుగువారి ఔన్నత్యం కోసం ప్రతిక్షణం కష్టపడుతున్న చంద్రబాబు నిండునూరేళ్లు, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. 25 ఏళ్లకే ఎమ్మెల్యే, 28ఏట మంత్రి, 45 ఏళ్లకే ముఖ్యమంత్రిగా బాధ్య తలు తీసుకున్న చంద్రబాబు సమైక్యరాష్ట్రంలో 9ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న రికార్డుని కూడా సొంతం చేసుకున్నారన్నారు. ఆరంభం నుంచీ తెలుగుదేశం పార్టీ ఆశయసాధన కోసం నడుం బిగించి ముందుకు నడిపించారని, పేదరిక నిర్మూలన కోసం అకుంఠిత దీక్షతో, ఆర్థిక అసమానతలు తొలగించడమే జీవిత ఆశయంగా పనిచేశారన్నారు. ఆయన తలపెట్టిన విజన్ 2047 ద్వారా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో తామంతా భాగస్వామ్యులం అవుతామని, ఆయనలాంటి నాయకుడితో కలిసి పనిచేసే అవకాశం రావడాన్ని పూర్వజన్మసుకృతంగా భావిస్తా అన్నారు. నిత్యం రేపటితరాల కోసం ఆలోచించే చంద్రబాబు దేశంలో బెస్ట్ సీఎంగా ఉంటారన్నారు. వ్యక్తిగతంగా తాను చంద్రబాబు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని తెలుగుజాతి భవిష్యత్ కోసం పనిచేస్తానని ప్రకటించారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా సివిల్స్, గ్రూప్స్ కోసం సన్నద్ధం అయ్యే ఎస్సీ, ఎస్టీ, బీసీ. మైనార్టీల యువతకి ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. అనం తరం ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ ఆ అల్లానే ప్రజల జీవితాల్లో వెలుగుల కోసం చంద్రబాబుని పంపించాడని భావిస్తామన్నారు. ఇవాళ ప్రపంచమంతా తెలుగుజాతి గర్వంగా జీవిస్తున్నారంటే ఆ ఖ్యాతి చంద్రబాబుకే చెల్లుతుందన్నారు. 4సార్లు ముఖ్యమంత్రిగా ప్రతిక్షణం ప్రజల మేలు కోరిన ఏకైక నాయకుడు చంద్రబాబు అని అభివర్ణించారు. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా అందరు బావుండాలన్నదే ఆయన కలగా పేర్కొన్నారు. అందుకే చంద్రబాబును చూసి తెలుగుజాతి గర్వపడుతోందని, ఆయన జన్మదినాన్ని పండగ వాతావరణంలో జరుపు కోవడమే అందుకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా వినుకొండ పట్టణంలో పలుచోట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేకులను కట్ చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ రజాక్, డాక్టర్ బి బాలు నాయక్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, బిజెపి నాయకులు లెనిన్, ఆయుబ్ ఖాన్,జనసేన నాయకులు నాగ శీను రాయల్,శంకర్ శ్రీనివాసరావు, పివి సురేష్ బాబు, సౌదాగర్ జానీ, తదితరులు పాల్గొన్నారు

# బలవంతపు భూసేకరణ ఆపాలి

మా భూములు ఇవ్వమని అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 20)

మండలంలోని కరేడులో ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ప్రభుత్వం కారు చౌకగా ఎస్సీ, ఎస్టీల భూములను అప్పజెప్పితే ఊరుకోమని, మా భూమి ఇచ్చే ప్రసక్తి లేదని ఆదివారం కరేడులోనే అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేశారు. ఆదివారం సాయంత్రం కరేడు ఎంపీపీ స్కూల్లో రామకృష్ణాపురం, ఉప్పరపాలెం, పొట్టేనుకుంటకు చెందిన ఎస్.సి లు,ఎస్టీలు సంయుక్తంగా మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ కి గంజి ఎలమంద, సుదర్శి మాల్యాద్రి అధ్యక్ష వహించారు. ఏ మీటింగ్ లో సిఐటియు నెల్లూరు జిల్లా కార్యదర్శి జీ. వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జీవీబీకుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న భూ సేకరణ పట్ల కరేడు గ్రామంలో ఉన్న ఎస్సీలకు, ఎస్సీలకు ఉన్న భయాందోళనలను అధికారులు తొలగించాలని కోరారు. పరిశ్రమల పేరుతో బలవంతంగా భూసేకరణ చేస్తే మా భూములు ఇవ్వమని ఏకగ్రీవంగా నిర్ణయం చేశారు. భూములు ,ఇల్లు పోతే ఉన్న బృత్తిపోయి నిరాశ్రయులుగా మారుతారని , కూలీలుగా మారిపోతారని పేర్కొన్నారు. తక్షణమే బలవంతపు భూసేకరణ ను ఆపాలని, ప్రజలలో ఉన్న భయాందోళనలను నివృత్తి చేయాలని కోరారు. ఈ మీటింగ్ లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు పొన్నం రామలక్ష్మమ్మ మాట్లాడారు. ఈ మీటింగ్ లో సిఐటియు నాయకులు గంజి శ్రీనివాసులు, రామకోటయ్య, ఎస్ గిరి, వీసం విజయ్,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఏలూరి నాగార్జున, కత్తి సుజాత, మల్లవరపు అంకమ్మరావు, ఐద్వా మండల నాయకురాలు మల్లవరపు లలితమ్మ, ఎస్ పెంచలమ్మ, చేవూరు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 20)

మండలంలోని కరేడు పంచాయితీ ధర్మారెడ్డి సంఘంలో శ్రీ సీతారాముల స్వామి వారి దేవస్థానం నందు జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ కార్యక్రమంలో ఆదివారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం చేసి ఎమ్మెల్యేకి తీర్థప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ ధర్మారెడ్డి సంఘంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కట్ చేసి చంద్రబాబు నాయుడుకి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా**
**శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు**
**అన్నా క్యాంటీన్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు**
**సీఎం జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ**
**కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

















(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 20)

ప్రజా సంక్షేమ ధ్యేయంగా తెలుగు ప్రజల ఉన్నతి లక్ష్యంగా అహర్నిశలు అలుపెరగని కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా కందుకూరు పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి గుడి వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు 108 కొబ్బరికాయలు కొట్టి చంద్రబాబు నాయుడు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో జీవించాలని మనసారా కోరుకున్నారు. నియోజకవర్గ పార్టీ నాయకులతో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముందుగా స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.. నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా పార్టీ ఆఫీసు నందు ఏర్పాటుచేసిన భారీ కేకును నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కట్ చేసి బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణంలోని వెంకటనారాయణ బజార్ వద్ద గల అన్నా క్యాంటీన్లో ఎమ్మెల్యే స్వయంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజలకు స్వయంగా వడ్డించి, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి అన్న క్యాంటీన్ వద్ద భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది అంటే అది ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పాలనలోనే జరిగిందని, గత వైసిపి పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధికి కాకుండా అరాచకానికి మొదటి స్థానంలో ఉంచారని ఎమ్మెల్యే గారు విమర్శించారు... ఈ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తేనే ఐదు కోట్ల మంది ప్రజలు బాగుపడాలనే ఉద్దేశంతో గత సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు అని పట్టం కట్టారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి 40 సంవత్సరాలుగా నిర్విరామంగా శ్రమిస్తూ నిత్య నూతన విధానాలతో రాష్ట్రాన్ని ఆర్థికంగా పారిశ్రామికంగా అగ్ర భాగాన నిలిపిన ధార్మికుడు చంద్రబాబు నాయుడు గారని కొనియాడారు...రాష్ట్ర అభివృద్ధి ప్రదాత విజన్ కలిగిన నాయకుడిని ప్రతిక్షణం ప్రజా సంక్షేమమే ప్రతి ఆలోచన అభివృద్ధి మనతో దూసుకుపోతున్న ఆయన విజన్ ఆయన ఉత్సాహం నేటి యువతకు నేతలకు ఆదర్శం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు పెడుతోందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడి 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగు తుందని ఇలాంటి ముఖ్యమంత్రి పదికాలాలపాటు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ముందుగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదే శాలతో నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కందుకూరు పట్టణంలోని ఏరియా హాస్పిటల్, స్వర్ణ స్వయంకృషి వికలాంగుల పాఠశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా రోగులకు, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, నాదెళ్ల వెంకటరమణయ్య, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, ముచ్చు శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ మున్నా, ముచ్చు వేణు, సవిడిబోయిన వెంకటకృష్ణ, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకట సుధాకర్, మురారిశెట్టి సుధీర్, చుండూరి శ్రీను, మహర్షి శీను, శ్రీహరి నాయుడు, కావలి ఏసుదాసు, పులి నాగరాజు తలతోటి మస్తాన్, తలమంచి బ్రహ్మయ్య, వలేటి వెంకటేశ్వర్లు వడ్లమూడి చెంచు నారాయణ షేక్ నజీర్, రూబీ, షేక్ గౌస్ బాషా పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ బత్తిన ఆదెమ్మ, పువ్వాడి మౌనిక అన్ని వార్డు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)

శ్రీరామ నవమి ఉత్సవాలలో భాగంగా కొత్తపట్నం పల్లవ పాలెం బిల్డింగుల పాలెం లో కొలువుతీరి ఉన్న శ్రీ సీతారాముల వారి కళ్యాణం ఆదివారం సాయంత్రం రామాలయం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగింది. డాక్టర్ చాపల వంశీ కృష్ణ ఆధ్వర్యంలో శ్రీవాణి విద్యానికేతన్, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు శ్రీరామ్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సంయుక్త నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా డాక్టర్ చాపల వంశీకృష్ణ ఇంటి నుండి పండితులు, పూజారుల వేద మంత్రాల మధ్య మేళతాళాలతో కళ్యాణ ఉత్సవ మూర్తులను కళ్యాణ వేదిక వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. వేద మంత్రోచ్చారణల మధ్య పండితులు కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. వేలాది మంది భక్తులు రాముడి వివాహ దృశ్యాన్ని చూసేందుకు తరలివచ్చారు . వేదపండితుల నేతృత్వంలో జరిగిన ఈ కల్యాణం భక్తుల మనసులను పరవశింపజేసింది. ఈ కార్యక్రమంతో ఊరంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కళ్యాణానికి ముందు హాస్పిటల్ సిబ్బంది ప్రదర్శించిన కోలాటం ఆద్యంతం ఆసక్తికరంగా సాగి గ్రామస్తులందరినీ ఆకట్టుకుంది. కళ్యాణం అనంతరం గ్రామం మొత్తం సుమారు ఐదు వేల మందికి అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం - పల్లవపాలెం గ్రామ అభివృద్ధికి తోడ్పడిన వివిధ రంగాల ప్రముఖులను గ్రామస్తులందరూ కలిసి ఘనంగా సత్కరించారు. గ్రామంలో విద్యాభివృద్ధికి చేసిన కృషికి గాను రిటైర్డ్ టీచర్ మోపిదేవి వెంకటేశ్వర్లుని, గ్రామ అభివృద్ధికి చేసిన కృషికి గాను రిటైర్డ్ దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెయ్యాల వెంకటేశ్వర్లుని, సామాజిక సేవా రంగం నుండి బుక్కాపురం వెంకట నాయుడుని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. గ్రామ కాపులు, పెద్దల సహకారంతో జరిగిన ఈ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరైన గ్రామ పెద్దలు కొత్తపట్నం పల్లవపాలెం గ్రామంలో విద్య, వైద్య రంగాలలో డాక్టర్ చాపల వంశీ కృష్ణ కుటుంబం చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. శోభాయమానంగా జరిగిన ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో గ్రామంలోని మూడు పాలేల కాపులు, సమ్మిడులు, పూజారులు, వినుకొండయ్య, శ్రీవాణీ విద్యానికేతన్ కరెస్పాండెంట్ చాపపల కొటేశ్వర రావు, శ్రీరామ్ బిల్డర్స్, డెవలపర్స్ డైరెక్టర్ చాపల శ్రీనివాసులు, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు ప్రముఖ గర్భ కోశ వైద్య నిపుణురాలు డాక్టర్ చాపల శాంత కుమారి, మల్టీ స్పెషాలిటీ వైద్యులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పేద విద్యార్థులకు అండగా నిలవడమే శివశక్తి ఫౌండేషన్ లక్ష్యం

ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం

ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేసిన జీవీ ఆంజనేయులు





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 20)**

విద్యను ప్రోత్సహిస్తూ పేదవిద్యార్థులకు సహాయసహకారాలు అందించడమే తమ శివ శక్తి ఫౌండేషన్ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్ర ప్రజలకు వెలకట్టలేని ఆస్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని, ఆయన బాటలో ఉన్నతమైన చదువులు, మంచి ఆలోచనలతో రాణించాలనుకునే వారందరికీ అండగా నిలుస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజును పురస్కరించుకుని.. ఇటీవల ఏపీ ఇంటర్ ఫలితాల్లో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రతిభ చూపిన వినుకొండ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను ఆదివారం ఆయన సన్మానించారు. టాపర్లుగా నిలిచిన వినుకొండ ఏపీ మోడల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థులు గురజాల ఆదిలక్ష్మి(981), పమ్మి కీర్తన(970), గుండ్లత్తోటి సంధ్య(964), వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎం.సాయి అవినాష్(940), పి.సంతోష్(935), షేక్ సల్మా(931), వినుకొండ కేజీబీవీ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎస్.హసిని(748), ఈపూరు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని షేక్ వర్షిణి(945)లకు శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టడం సంతోషాన్ని ఇచ్చింద న్నారు. పేదరికం వల్ల ప్రతిభ ఉన్న ఏ విద్యార్థీ విద్యకు దూరం కాకూడదనే సంకల్పంతో ఈ ఉప కారవేతనాలు అందిస్తున్నామన్నారు. చురుకైన యువత సివిల్స్, గ్రూప్స్ ఉద్యోగాల్లో గెలిచి ప్రజలకు సేవచేసేందుకూ ప్రత్యేకంగా స్కాలర్‌షిప్ ఇస్తామన్నారు. ప్రజలంతా సంతోషం, సంక్షేమంతో ఉండాలని నిరంతరం అలోచించే చంద్రబాబు వ్యక్తిత్వం విద్యార్థులు, యువతకు ఆదర్శం కావాలన్నారు. రాగద్వేషాలు, పగలుప్రతీకారాలకు అతీతంగా అభివృద్ధిని కోరుకునే నాయకుడి విజన్-2047లో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు రోజులో 18 గంటలకు ప్రజలు, రాష్ట్రం కోసమే కేటాయిస్తారని అందుకే 5 దశాబ్దాలుగా ప్రజా జీవితంలో ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ముస్తాక్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

## కరేడు పంచాయతీ ధర్మారెడ్డి సంఘంలో శ్రీ సీతారాముల కళ్యాణం

పాల్గొన్న బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చిట్టా తిరుమల

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 20)**



మండలంలోని కరేడు పంచాయతీ పరిధి ధర్మారెడ్డి సంఘంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యురాలు చిట్టా తిరుమల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకుల వేదమంత్రాలు చేత తీర్థ





ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కళ్యాణికి వచ్చిన భక్తులందరితో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యురాలు చిట్టా తిరుమల, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రేమ, శాంతి, క్షమాగుణాన్ని పంచే పండగ ఈస్టర్

వినుకొండ ఇమ్మానుయేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మక్కెన






**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 20)**

సమాజంలో ప్రేమ, శాంతి, క్షమాగుణాన్ని నింపే పండగ ఈస్టర్ అని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. క్రీస్తు పునరుత్థాన సందేశంతో పాటు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులు తీసుకుని వస్తాయన్నారు. వినుకొండ-నరసరావుపేట రోడ్డులోని ఇమ్మానుయేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ఘనంగా నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న ఆయన క్రైస్తవ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ వినుకొండలో అన్ని మతాల ప్రజలు ఐక్యతతో జీవిస్తున్న వాతావరణం ఎంతో గర్వకారణం.. ఆ స్ఫూర్తిని మున్ముందు కూడా కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. క్రీస్తు బోధనలు మానవాళికి శాంతి, ఐక్యత, సన్మార్గం లోజీవనానికి మార్గదర్శనం చేస్తాయన్నారు. క్రైస్తవ సమాజం సేవలు, శాంతి స్థాపనకు వారు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమం కోసం కట్టుబడి ఉందన్నారు. క్రైస్తవసోదరులకు హృదయపూర్వక ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, చర్చిపెద్దలు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ సమాజ సభ్యులు పాల్గొన్నారు.





# కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే విజయ్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)**

ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి,జాతీయ టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఒంగోలులో మంగమూరు రోడ్డులో మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ కేక్ కటింగ్ చేసి బాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు,మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు , గొట్టిపాటి రాఘవరావు ,గొల్లపూడి సుబ్బారావు గారు,గుమ్మడి సాయిబాబా , రంపతోటి అంకారావు , అరికట్ల సుమతి, గట్టినేని అయ్యన్న , మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు , ఉప్పుగుండూరి నాగేశ్వరావు, నల్లూరి గోపి, అబ్బూరి శ్రీనివాసరావు, రావులపల్లి సురేష్, రామకృష్ణరెడ్డి, ఆళ్ళ అవినాష్, దోడ్డా వెంకట్రావు, ధనుష్, సాయి చరణ్, యోగి, శ్రీను, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఒంగోలు ఎంపి మాగుంటను కలిసిన టిడిపి నేతలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)**

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డిని పొదిలి మండల టిడిపి నేతలు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిని కలిసిన వారిలో పొదిలి మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, డీలర్ అదేశ్వరరెడ్డి, టీడీపీ యువ నాయకులు రఘు, తదితరులు పాల్గొన్నారు.

